# నేడు జబర్దస్త్ స్కిట్స్

ప్రజాశక్తి- కర్నూలు కల్చరల్

శనివారం సాయంత్రం 6:30 గంటలకు టిజివి కళాక్షేత్రం ఆధ్వర్యంలో సీక్యాంప్ లలితకళా సమితిలో జబర్దస్త్ కామెడీ స్కిట్స్ ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు పత్తి ఓబులయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సినీనటులు పృథ్వి హాజరవుతున్నారన్నారు. జబర్దస్త్ స్కిట్స్‌లో కళాకారులు మోహన్, నవీన్, జై.రమేష్, నాని, రజిని, శ్రీకళ తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అన్నారు.

## దోమల నివారణకు హైపో ద్రావణం పిచికారి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 16 వార్డులో పాణ్యం మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జి గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో దోమల దాడి నివారణకు హైపోద్రావణం పిచికారి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కల్లూరు అర్బన్ కన్వీనర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, అర్బన్ వార్డుల ఉపాధ్యక్షుడు పెద్ద బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరుకు లాజరస్ దరఖాస్తు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్



జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థులు విజయవాడకువెళ్లి దరఖాస్తులను అందజేస్తున్నారు. ఈ మేరకు కోడుమూరు నియోజకవర్గ స్థానానికి అభ్యర్థిగా లాజరస్ పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. డిసిసి అధ్యక్షుడు బాబురావు రాష్ట్ర ఎస్‌సి సెల్ చైర్మన్ సాకే శంకర్ నాయకులు రవికుమార్ ,రవి ప్రకాష్ ఉన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పాలు అంశాలపై అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కుల గణన సర్వేలో 14 మండలాలు వెనుకబడి ఉన్నాయని, ఈ మండలాల్లో ఎట్టి పరిస్థితుల్లో 90 శాతం దాటాలని ఎంపిడిఒలను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ బయట పోలింగ్ స్టేషన్ నంబరు, ఓటర్ల సంఖ్య తదితర వివరాలను పెయింటింగ్‌తో రాయించాలన్నారు.

# అక్రమ అరెస్టులు దారుణం

- ఆశాలపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తేయాలి
- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- రాష్ట్ర వ్యాప్తంగా విధుల బహిష్కరణ



తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్న ఆశావర్కర్లు

ప్రజాశక్తి-యంత్రాంగం

'చలో విజయవాడ' సందర్భంగా పోలీసుల అక్రమ అరెస్టులు, నిర్బంధాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు శుక్రవారం విధులు బహిష్కరించి ధర్నాలు, ఆందోళనలు చేశారు. కనీస వేతనం అమలు చేయాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, పని ఒత్తిడి తగ్గించాలని, హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలని చూడకుండా పోలీసులు తమ పట్ల దారుణంగా వ్యవహరించారని అన్నారు. 'చలో విజయవాడ'కు వెళ్లిన వారిపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. పశ్చిమగోదావరి జిల్లాలో పిహెచ్‌సిలు, అర్బన్ హెల్త్ సెంటర్ల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఏలూరులోని అర్బన్ హెల్త్ సెంటర్‌లు, పిహెచ్‌సిలతోపాటు చాట్రాయిలో ర్యాలీ, బయ్యన్నగూడెంలో రాస్తారోకో చేపట్టారు. బుట్టాయగూడెంలో రాస్తారోకో చేపట్టి అనంతరం పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన చేశారు.

కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో మానవహారం చేపట్టారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిల్లాల్లోని తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఈ ధర్నాలకు సిపిఎం, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. విశాఖలోని జగదాంబ సెంటర్ వద్ద ధర్నా, గాజువాక, భీమిలిలో ర్యాలీలు, మానవహారాలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు, అల్లూరి జిల్లా పాడేరు, రంపచోడవరం డివిజన్లలో నిరసనలు తెలిపారు. నంద్యాల జిల్లా ఆత్మకూరులో ర్యాలీ చేపట్టారు. ఆశావర్కర్లపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తిరుపతి జిల్లా గూడూరు టవర్ క్లాక్ సెంటర్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేశారు. సూళ్లూరుపేటలో సిఐటియు కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. విజయనగరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట, టిపిగూడూరు, కావలిరూరల్‌లో పోలీసుల వైఖరిని నిరసిస్తూ ధర్నాలు చేశారు. బాపట్ల జిల్లా రేపల్లెలోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద నిరసన, ప్రకాశం జిల్లా గిద్దలూరులో నిరసన ర్యాలీ, వెలిగండ్లలో రాస్తారోకో చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఆందోళనలు చేశారు.

# విద్యుత్ కేంద్రాల భద్రతా సిబ్బందికి జీతాలు లేవు

- వందకోట్లకు పైగా బకాయిలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుదుత్పత్తి సంస్థలను పరిరక్షించే బలగాలకు సకాలంలో జీతాలు అందడం లేదు. ఈ విషయంలో జెన్‌కో గాని, ఆర్థికశాఖగాని స్పందించడంలేదని అంటున్నారు. దీంతో భద్రతను పర్యవేక్షించే స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది అనేక ఇబ్బందులకు గురి కావాల్సివస్తోంది, వీరికి బకాయిలు పడ్డ మొత్తం వందకోట్ల రూపాయలపైనే ఉన్నట్లు చెబుతున్నారు.

రాష్ట్రంలో ఉన్న కీలక విద్యుదుత్పత్తి కేంద్రాలకు భద్రత కల్పించే బాధ్యతను చాలాకాలంగా ఎస్పీఎఫ్ కే అప్పగించారు శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంతోపాటు మరికొన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలు కూడా ఎస్పీఎఫ్ ఆధీనంలోనే ఉన్నాయి. ఈ కేంద్రాల వద్ద వందల సంఖ్యలో ఎస్పీఎఫ్ బలగాలు పహారా కాస్తుంటాయి. వాస్తవానికి ఎస్పీఎఫ్ ఒక ప్రత్యేక దళం అయినప్పటికీ, అనేక ప్రభుత్వ రంగ సంస్థలు వీరి సేవలను వినియోగించుకుంటున్నాయి. దీనికోసం ఆయా సంస్థలే ఎస్పీఎఫ్ బలగాలకు జీతభత్యాలు భరించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే జెన్‌కో కూడా తన పరిధిలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం, నెల్లూరు జిల్లాలోని దామోదరం సంజీవయ్య విద్యుత్ కేంద్రం, ఇబ్రహీంపట్నం వద్ద ఉన్న నార్ల తాతారావు విద్యుత్ కేంద్రం, నాగార్జునసాగర్ పవర్ హౌస్, నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ డ్యామ్ కేంద్రాలకు ఎస్పీఎఫ్ బలగాలను వినియోగిస్తోంది.

ఈ ఆరు కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్‌కి జెన్‌కో నుంచి 134 కోట్ల రూపాయల వరకు బకాయిలు ఉన్నట్లు తెలిసింది. అత్యధికంగా నార్ల తాతారావు విద్యుత్ కేంద్రానికే 43 కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉందని అధికారులు అంటున్నారు. ఆ తరువాత రాయలసీమ విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న బలగాలకు 30 కోట్లకుపైగా, దామోదరం సంజీవయ్య విద్యుత్ కేంద్రంలో పనిచేసే వారికి 25 కోట్ల రూపాయలకుపైగా బకాయిలు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ బకాయిలపై 2022 అక్టోబర్ లోనే అనేక పర్యాయాలు జెన్ అధికారులకు, ఆర్థికశాఖ అధికారులకు ఎస్పీఎఫ్ నుంచి లేఖలు వెళ్లాయి. అయినప్పటికీ ఇంతవరకు నిధులు విడుదల కాలేదని సమాచారం.

# రవాణా సమ్మె విజయవంతం చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రవాణా రంగం కార్మికు హక్కుల సాధన కోసం కేంద్ర కార్మిక సంఘాలు ఈ నెల 16న దేశ వ్యాప్తంగా చేపట్టే రవాణా రంగం సమ్మెను విజయవంతం చేయాలని విశాఖ మోటారు ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో కమిటీ సమావేశం శుక్రవారం సిఐటియు నాయకులు పి.రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ.. రవాణా రంగాన్ని, రోడ్లను నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ కింద ప్రయివేటు వారికి ధారదత్తం చేస్తున్నారని విమర్శించారు. ఓనర్ కమ్ డ్రైవర్లు లేకుండా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే మోటారు ట్రాన్స్‌పోర్టు చట్టం, సెక్షన్ 106 (1, 2) పేరిట దాడులు చేస్తున్నారన్నారు. రవాణా రంగంలో డ్రైవర్లదే కీలకపాత్ర అని, వారికి ప్రభుత్వాలు ఏ విధమైన సహాయమూ అందించడం లేదని తెలిపారు. రవాణా రంగ కార్మికుల ద్వారా ప్రభుత్వాలకు లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా వారి సంక్షేమానికి ఎటువంటి చట్టమూ లేకపోవడం శోచనీయమన్నారు. డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్‌లో పన్ను మినహాయింపు ఇవ్వాలని, రవాణా కార్మికులకు ఉరితాడు వంటి సెక్షన్ 106 (1, 2), మోటారు ట్రాన్స్‌పోర్టు సవరణ చట్టం 2019, జిఒ నెంబరు 21లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



ధర్నా చేస్తున్న నిరుద్యోగులు

# మెగా డిఎస్‌సి కోసం నిరుద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల టీచర్ పోస్టుల భర్తీ కోసం మెగా డిఎస్‌సి విడుదల చేయాలని, విద్యా రంగాన్ని బలోపేతం చేయాలనే డిమాండ్‌తో డివైఎఫ్‌ఐ, ఎస్ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత పల్నాడు జిల్లా నరసరావుపేటలో శుక్రవారం ధర్నా చేశారు. అనంతరం కలెక్టరేట్‌కు ప్రదర్శనగా వెళ్లి డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ ప్రతి ఏటా డిఎస్‌సి విడుదల చేస్తానని ఎన్నికల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చి విస్మరించారన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో 6,100 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేసి డిఎస్‌సి అభ్యర్థులను మోసం చేశారని మండిపడ్డారు. లక్షల సంఖ్యలో ఉన్న డిఎస్‌సి అభ్యర్థులకు ఈ ఉద్యోగాలు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. జిఒ 117ను వెంటనే రద్దు చేయాలని, మూసేసిన పాఠశాలలను పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. పోరాటాల ఫలితంగా రద్దయిన అప్రెంటిస్ విధానాన్ని మళ్లీ అమలు చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. ధర్నాలో డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, ఎస్ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కె.సాయికుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు.



# ఆర్‌టిఒ కార్యాలయం వెళ్లే రోడ్డును నిర్మించాలి

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్


కర్నూలు ఆర్‌టిఒ కార్యాలయానికి పుల్లారెడ్డి కళాశాల నుంచి ఆర్‌టిఒ కార్యాలయానికి వెళ్లే రోడ్డు ఆద్యంతం గుంతల మయంగా ఉందని నూతనంగా రోడ్డు నిర్మించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ. పుల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రోడ్డును పరిశీలించారు. వాహనదారులు అటుగా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. అడుగడుగునా గుంతల మయంగా ఉండడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారన్నారు. రోడ్డు రవాణాశాఖ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు.



# ఎన్నికల దృష్ట్యా ఎగ్జిబిషన్ నిర్వహించొద్దు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కర్నూలు నగరంలో ఎగ్జిబిషన్‌ను నిర్వహించొద్దని టిడిపి కార్పోరేటర్లు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో 2014 , 2019 ఎన్నికల సమయంలో కూడా ఎగ్జిబిషన్ పెట్టలేదని కమిషనర్‌తో చెప్పినట్లు కార్పోరేటర్లు తెలిపారు. ఈ ఎన్నికల సంవత్సరంలో కూడా అదే పద్ధతి పాటించాలని కోరారు. మార్చి1 నుండి మే 31వరకు ఎగ్జిబిషన్ నిర్వహణకు చేపట్టబోయే టెండర్ ప్రక్రియను నిలిపివేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఎగ్జిబిషన్ నిర్వహించడం వల్ల అధికార పార్టీ నేతలు ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని కమిషనర్‌కు వివరించినట్లు కార్పోరేటర్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కురువ పరమేష్, కార్పోరేటర్లు జకియా అక్సారీ, విజయకుమారి, కైపపద్మలతా రెడ్డి, మాజీ కార్పోరేటర్లు సుంకన్న, పామన్న, బొల్లెద్దుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రతా మాసోత్సవాల ర్యాలీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రోడ్డుభద్రతా మాసోత్సవాల సందర్భంగా శనివారం రోడ్డు భద్రత గురించి కర్నూలు బస్‌స్టేషన్ నుండి ప్లాకార్డ్‌తో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పర్సనల్ ఆఫీసర్ సుధాకర్ , డిపో మేనేజరులు సుధారాణి సర్దార్ హుస్సేన్ల అధ్యక్షతన దాదాపు 60 మంది ఎపిపిటిడికి చెందిన సిబ్బంది రీజినల్ మేనేజర్ ఆఫీస్ నుండి కర్నూలు 1, కర్నూలు 2 డిపో నుండి ఆఫీస్ సిబ్బంది ,కండక్టర్స్ , డ్రైవర్స్ , గ్యారేజి సిబ్బంది సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# గోపాకృష్ణకు ఘన సన్మానం

ప్రజాశక్తి -కర్నూలు అగ్రికల్చర్



ఉద్యానశాఖలో 39 సంవత్సరాలుగా సేవలను అందించి శుక్రవారం పదవి విరమణ చేసిన గోపాలకృష్ణ కు ఉద్యాన వన శాఖ జాయింట్ డైరెక్టర్ రామాంజనేయులు, ఎపిఎంఐపి పిడి ఉమాదేవిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యాన శాఖలో మంచి క్రమశిక్షణతో ఉద్యోగ బాధ్యతలు నిరవర్తించారని అలాంటి వ్యక్తి శాఖకు చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ తప్పదని ఉద్యోగం చేసినన్ని రోజులు మంచి పేరు తెచ్చుకునేలా ప్రతి ఉద్యోగి విధులు నిర్వర్తించాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఐపి ఎపిడి రాజా కృష్ణారెడ్డి, విశ్రాంత డిడి మురళి మోహన్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.


HDFC BANK
We understand your world

బ్రాంచి ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం. 40/304, కృష్ణా జ్యోత్న కాంప్లెక్స్, భాగ్య నగర్, మౌర్య ఇన్ హోటల్, కర్నూలు, పిన్: 518001.

**అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన**

సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(6) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన

పై చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 14 క్రింద జారీచేయబడిన ఆర్డర్ తేది **15.12.2022** ప్రాతిపదికన **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే దిగువ పేర్కొన్న ఆస్తిని **భౌతికంగా స్వాధీనంచేసుకోబడినది.** సెక్యూర్డ్ క్రెడిటర్స్‌కు **20.11.2021** నాటికి **రూ.2,11,38,222.61 పై.లు (రూపాయలు రెండు కోట్ల పదకొండు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల ఇరువై రెండు మరియు అరవై ఒక పైసలు మాత్రమే)**లను ప్లస్ 21.11.2021 నుండి బకాయి లను రియలైజేషన్ వరకు వర్తించబడు వడ్డీ, వ్యయాలు మరియు ఇతర చార్జీలు తో రికవరీచేయుట కొరకు దిగువ పేర్కొన్న తేదీన ఇ-వేలం ద్వారా సదరు చట్టం యొక్క రూల్ 8 క్రింద **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది ప్రాతిపదికన"** ఇందు దిగువ వివరించిన ఆస్తిని విక్రయించుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయించారు. రుణగ్రహీత/ తాకట్టుదారు/హామీదారు/సెక్యూర్డ్ అసెట్స్/బకాయిలు/రిజర్వు ధర/తేది& సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుల మొత్తాలు దిగువ పేర్కొనుట జరిగింది.

| క్ర. సం | రుణగ్రహీతల పేరు& విక్రయించబడుచున్న ఏవైతే అస్తుల రికవరీ కొరకు బకాయి మొత్తాలు | స్థిరాస్తుల లొకేషన్& వివరాలు మరియు రిజర్వు ధర | పరిశీలన తేది | ఆన్‌లైన్ వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|
| 1<br>2<br>3<br>4<br>5 | **కె. గోపాల్, కాంచనం, లక్ష్మమ్మ, కాచంనం శ్రీనివాస ప్రసాద్, ప్రిన్సెస్ జెవలరీ వర్క్‌షాపు, ప్రిన్సెస్ జెవలర్స్& డిజైనర్స్.** తేది: 25.11.2021 నాటి సెక్షన్ 13(2) క్రింది నోటీసు ప్రకారం **రూ.2,11,38,222.61** పై.లు. | కర్నూలు జిల్లా, కర్నూలు సబ్-రిజిస్ట్రార్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిల్లో 277.77చ.గ.ల విస్తీర్ణంతో వార్డు నం.40, సర్వే నం.122, ఫ్లాట్ నం.14, డోర్ నం.40/814తో టెలికమ్యూనికేషన్ ఆఫీసు రోడ్డు, శ్రీనివాస నగర్ వద్దగల ఇంటి ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ఇతరుల సైటు, **తూర్పు:** ఇంటి నం. 40/814-1, **పడమర:** ఇంటి నం.40/814-2. **కొలతలు:** తూర్పాపడమర: 25అ.లు, ఉత్తరరాదక్షిణం: 100'అ.లు. **రిజర్వు ధర: రూ.2,55,07,000/- (రూపాయలు రెండు కోట్ల యాభై ఐదు లక్షల ఏడు వేలు మాత్రమే)** | **22.02.2024 & 23.02.2024 ఉ॥11గం.ల నుండి మ॥3గం.ల మధ్య** | **26.02.2024న ఉ॥11గం.ల నుండి మ॥ 12.30గం.ల వరకు, కనీస బిడ్ పెంపుదల రూ.50,000/- (రూపాయలు యాభై వేలు మాత్రమే)** |

పై చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 14 క్రింద జారీచేయబడిన ఆర్డర్ తేది **20.03.2020** ప్రాతిపదికన **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే దిగువ పేర్కొన్న ఆస్తిని **భౌతికంగా స్వాధీనంచేసుకోబడినది.** సెక్యూర్డ్ క్రెడిటర్స్‌కు **16.03.2019** నాటికి **రూ.51,41,226.71 పై.లు (రూపాయలు యాభై ఒక లక్షల నలభై ఒక వేల రెండు వందల ఇరువై ఆరు మరియు డెబ్బై ఒక పైసలు మాత్రమే)**లను ప్లస్ 17.03.2019 నుండి బకాయి లను రియలైజేషన్ వరకు వర్తించబడు వడ్డీ, వ్యయాలు మరియు ఇతర చార్జీలు తో రికవరీచేయుట కొరకు దిగువ పేర్కొన్న తేదీన ఇ-వేలం ద్వారా సదరు చట్టం యొక్క రూల్ 8 క్రింద **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది ప్రాతిపదికన"** ఇందు దిగువ వివరించిన ఆస్తిని విక్రయించుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయించారు. రుణగ్రహీత/ తాకట్టుదారు/హామీదారు/సెక్యూర్డ్ అసెట్స్/బకాయిలు/రిజర్వు ధర/తేది& సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుల మొత్తాలు దిగువ పేర్కొనుట జరిగింది.

| | | | | |
|---|---|---|---|---|
| 1<br>2 | **శ్రీ జక్క శ్రీనివాస్, శ్రీమతి జక్క రాజేశ్వరి,** ఇరువురి నివాసం: డోర్ నం.29/ 178-హెచ్8-డి-506, ఎస్‌బిఐ కాలనీ, నంద్యాల, కర్నూలు, ల్యాండ్ మార్క్-డా॥ రాణి ప్రమీళ హాస్పిటల్, అం.ప్ర.-518501. **తేది: 18.03.2019 నాటి సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం రూ.51,41,226.71 పై.లు.** | **1)** కర్నూలు రెవెన్యూ డివిజన్ మరియు ఎస్ఆర్‌డి నంద్యాల యొక్క సర్వే నం.లు 2306పైకి, 2306/1పైకి మరియు 2306/6 లలో 985 చ.అ.లు (ఉమ్మడి ఏరియాతో కలిపి)కు కొలతలుగా, కర్నూలు జిల్లా, నంద్యాల టౌన్, ఎస్‌బిఐ కాలనీ, శిల్పా రెయిన్‌బో టవర్స్, రెండవ అంతస్తు, (తుంగభద్ర టవర్‌లో ఫ్లాట్ 201 బ్రోచర్ ప్రకారం) మున్సిపల్ అనుమతి ప్రకారం ఫ్లాట్ నం.115గల నివాసిత ఫ్లాట్ (మరింత విపులంగా సేల్ డీడ్ పత్రం నం.2223/2006 లోని షెడ్యూలులో వివరించబడినది). **సరిహద్దులు: తూర్పు:** ఒపెన్ టు స్కై, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై **2)** కర్నూలు రెవెన్యూ డివిజన్ మరియు ఎస్ఆర్‌డి నంద్యాల, కర్నూలు జిల్లా, నంద్యాల టౌన్, ఎస్‌బిఐ కాలనీ, యొక్క సర్వే నం.లు 2306పైకి, 2306/1పైకి మరియు 2306/6 పైకి లలో 1520 చ.అ.లు (ఉమ్మడి ఏరియాతో కలిపి)కు కొలతలుగా, శిల్పా రెయిన్‌బో టవర్స్, నాల్గవ అంతస్తులో, (కృష్ణా టవర్‌లో ఫ్లాట్ 506 బ్రోచర్ ప్రకారం) ఫ్లాట్ నం.414 గల నివాసిత ఫ్లాట్ (మరింత విపులంగా సేల్ డీడ్ పత్రం నం.8292/2012 లోని షెడ్యూలులో వివరించబడినది). **సరిహద్దులు: తూర్పు:** కారిడార్& ఒపెన్ టు స్కై, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** కారిడార్& ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై. **రిజర్వు ధర: రూ.87,62,000/- (రూపాయలు ఎనభై ఏడు లక్షల అరవై రెండు వేలు మాత్రమే) (ఆస్తి-1- రూ.36,25,000/- & ఆస్తి-2- రూ.51,37,000/-)** | **22.02.2024 & 23.02.2024న ఉ॥ 11గం.ల నుండి మ॥ 3గం.ల మధ్య** | **26.02.2024 ఉ॥ 11గం.ల నుండి మ॥ 12.30గం.ల వరకు, కనీస బిడ్ పెంపుదల మొత్తాలు రూ.50,000/- (రూపాయలు యాభై వేలు మాత్రమే)** |

చెల్లించు తేదీ మరియు/లేదా రియలైజేషన్ వరకు వర్తించబడు తదుపరి వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు/ఖర్చులు/చార్జీలు మొ॥వంటి వాటితో

**నియమాలు& షరతులు**

1. ఇవేలం అనునది **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది ప్రాతిపదికన"** నిర్వహించబడుతుంది.
2. అధీకృత అధికారికి సమాచారం ఉన్నంత వరకు పై పేర్కొన్న ఆస్తి పై రుణభారాలు లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు వేలానికి పెట్టు ఆస్తి పై రుణభారాలు, టైటిలు మరియు ఆస్తికి సంబంధించిన క్లెయింలు/హక్కులు/బకాయిలును బిడు దాఖలుచేయుటకు ముందే స్వతంత్రంగా విచారణ జరుపుకోవలెను. ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఏదేని కమిటుమెంటు లేదా ప్రాతినిధ్యం వహించదు. బ్యాంకుకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు భవిష్యతు రుణభారాలతో ఆస్తి విక్రయించబడుతుంది. అధీక్రుత అధికారి/సెక్యూర్డు క్రెడిటరు ఏదేని థర్డు పార్టీ క్లెయింలు/హక్కులు/బకాయిలుకు ఏ రూపేనా బాధ్యులు కారు.
3. బిడ్డు సమర్పించుటకు ముందు పై ఆస్తులను పరిశీలించి మరియు వారంతటవారుగా సంతృప్తి చెందుట పూర్తిగా బిడ్డరుదారులదే బాధ్యత. వేలంపై పెట్టు ఆస్తి పరిశీలన పై ఆస్తి వివరణలో పేర్కొన్న సైటు వద్ద ఆసక్తిగల బిడ్డరుదారులకు అనుమతించబడును.
4. ఆసక్తిగల బిడ్డరుదారులు వారి ధరావత్తును వెబ్‌పోర్టల్ :**https://eauction.samil.in**.ద్వారా దాఖలుచేయవలెను. లాగిన్ ఐడి& పాస్‌వర్డ్ ద్వారా (**https://eauctions.samil.in**).తో పేరును నమోదుచేయుట ద్వారా ఉచితంగా యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను పొందవచ్చును). ధరావత్తును బెనిఫిషరీ పేరు: **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్,** ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0000240 పేరున అకౌంట్ పేరు: ఆన్‌లైన్ దరఖాస్తు ఖాతా-ఆర్‌పిఎం లీగల్, దిగువ ఖాతానం. 50200006492171లో ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా చెల్లించవలెను. ధరావత్తునకు చెక్కులు/డిమాండ్ డ్రాఫ్టులు స్వీకరించబడవని దయచేసి గమనించగలరు.
5. వెబ్ పోర్టల్ లో బిడ్డరుదారుచే రిజిస్ట్రేషన్ తరువాత (ఒకసారి), ఆసక్తిగల బిడ్డరుదారులు/కొనుగోలుదారులు బిడ్ పత్రాలు దాఖలుచేయుటకు చివరి తేదీకి ముందు వెబ్‌పోర్టల్‌లో దిగువ పత్రాల కాపీలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరబడుచున్నవి, అవి: 1) డిమాండ్ డ్రాఫ్టు/చాలాను కాపీ, 2) పాన్ కార్డు కాపి; 3) గుర్తింపు/ చిరునామా రుజువు (కెవైసి) రుజువు అనగా., ఓటరు ఐడికార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్ పోర్టు/రేషన్ కార్డు మొ॥వాటి స్వంత ధృవీకరణ కాపీ, ఇవి లేనిచో, బిడ్ తిరస్కరించబడు ఆస్కారం ఉంటుంది. అనుబంధం-2&3 యొక్క స్కాన్ కాపీ అప్‌లోడింగ్ (వెబ్‌పోర్టల్: **https://eauctions.samil.in**) నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. పూర్తిగా నింపిన & సంతకంచేసిన తరువాత సమర్పించుట అవసరం.
6. ఆసక్తిగల బిడ్డరుదారులు ఎవరికైతే లాగిన్ ఐడి క్రియేట్‌చేయుట & పాస్‌వర్డ్, అప్‌లోడింగ్ డేటా, బిడ్ దాఖలుచేయుట, ఇ-బిడ్డింగ్ ప్రక్రియ పై శిక్షణ మొ॥వాటిలో సహాయం కొరకు సంప్రదించవచ్చును: మెసర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి: **శ్రీ శేఖర్ సింగ్, టెలి నం. +91--7428993244, ఇ-మెయిల్: shekhar.s@cartradeexchange.com** మరియు ఏదేని ఆస్తికి సంబంధించిన విచారణలకు సంప్రదించండి: **శ్రీ శివ శంకర్ రెడ్డి ఏ., టెలి నం.9676666477** వారిని పని దినాలలో కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చును.
7. కేవలం కొనుగోలుదారులు మాత్రమే వాలిడ్ యూజర్ ఐడి/పాస్‌వర్డ్‌ను కలిగియుండవలెను మరియు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుట కొరకు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా ధరావత్తు చెల్లింపు ఆమోదం కలిగియున్న వారు అర్హులు.
8. ఆసక్తిగల బిడ్డరు రిజిస్ట్రేషన్ ప్రక్రియ (ఒక సారి) మరియు యూజర్ ఐడి& పాస్‌వర్డ్ స్వంతంగా పూర్తిచేసిన తరువాత **26.02.2024న లేదా ముందుగా సా॥ 4 గం.ల వరకు** వారి బిడ్ పత్రం (ధరావత్తు (రిజర్వు ధరలో 10%కు తక్కువ కాకుండా) మరియు కోరిన పత్రాలు (పాయింట్ నం.5లో పేర్కొనబడినవి) దాఖలుచేసిన వారు, ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుటకు అధీకృత అధికారి వెరిఫికేషన్ (పత్రాలు) మరియు/లేదా ఆమోదం ప్రాతిపదికన అర్హత కలిగియుంటారు.
9. ఆన్‌లైన్ ఇంటర్‌సె బిడ్డింగ్ సమయంలో, బిడ్డరుదారు 'బిడ్ పెంపు మొత్తం'(పై పేర్కొన్న) లేదా గుణాంకాలు ప్రకారం వారి బిడ్ మొత్తాలను మెరుగుపరుచుకోవచ్చును మరియు ఇవేలం ముగింపు సమయానికి చివరి 5 నిమిషాల్లో బిడ్ వేసిన విషయంలో, ముగింపు సమయం ఆటోమేటిక్‌గా 5 నిమిషాలు పొడిగించబడుతుంది (ఇవేలం ప్రక్రియ ముగింపు వరకు ప్రతి సారి), లేనిచో, ఆటోమేటిక్‌గా ముగించబడుతుంది. బిడ్డరుదారులు ఎవరైతే ఇవేలం ప్రక్రియ ముగింపున గరిష్ట బిడ్ మొత్తం (రిజర్వు ధరకు తగ్గకుండా) సమర్పించిన, వారిని అవసరమైన వేరిఫికేషన్ తరువాత అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్‌చేత గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడుతుంది.
10. గెలుపొందిన బిడ్డరుదారు ధరావత్తును అమ్మకం ధరలో భాగంగా సర్దుబాటుచేయబడుతుంది మరియు గెలుపొందని బిడ్డరుదారులకు ధరావత్తు తిరిగి ఇచ్చివేయబడుతుంది. ధరావత్తుకు ఎటువంటి వడ్డీ ఇవ్వబడదు. గెలుపొందిన బిడ్డరుదారు అమ్మకం ధరలో 25%ను డిపాజిట్‌చేయవలెను, అధీకృత అధికారిచేత బిడ్ ధర ఆమోదించిన వెంటనే, ఇప్పటికే చెల్లించిన ధరావత్తును సర్దుబాటుచేయబడుతుంది మరియు అమ్మకం ధరలో మిగతా 75%ను అమ్మకం యొక్క 15వ రోజున లేదా ముందుగా లేదా అధీకృత అధికారి మరియు బిడ్డరు మధ్య వ్రాతపూర్వకంగా జరిగిన ఒప్పందపు కాలవ్యవధి లోగా డిపాజిట్‌చేయవలసి ఉంటుంది. గెలుపొందిన బిడ్డరుదారు చెల్లించుటలో డిఫాల్టి విషయంలో, ఇప్పటి వరకు చెల్లించిన మొత్తాలు జప్తుచేయబడుతుంది మరియు ఆస్తిపై క్లెయింలు రద్దుచేయబడుతాయి మరియు తిరిగి ఇ-వేలం నిర్వహించబడుతుంది మరియు డిఫాల్టింగ్ రుణగ్రహీత ఆస్తి/ మొత్తంకు సంబంధించి క్లెయింలు కలిగియుండరు.
11. ఆసక్తిగల అర్హతగల బిడ్డరుదారులు ఇ-వేలం పై ఆన్‌లైన్ శిక్షణను మెసర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ నుండి ఇ-వేలం తేదికి ముందు పొందవచ్చును. ఏదేని ఇంటర్నెట్ నెట్‌వర్క్ సమస్యల కొరకు అధీకృత అధికారి గాని/ బ్యాంకు కాని లేదా మెసర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ బాధ్యులు కారు. ఇ-వేలం లో పాల్గొనుట కొరకు కావలసిన సాంకేతిక ఏర్పాట్లను స్వంతంగా బిడ్డరుదారులు చేసుకోవలెను.
12. కొనుగోలుదారు వర్తించు స్టాంపు డ్యూటీ/ట్రాన్స్‌ఫర్ చార్జీలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ చార్జీలు, ఫీజులు మొ॥వంటి ఏదేని సంస్థకు బకాయి ఉన్న చట్టబద్ధ/చట్టబద్ధేతర బకాయిలును భరించవలసి ఉంటుంది.
13. అధీకృత అధికారి గరిష్ట ధరనే ఆమోదించుటకు కట్టుబడియుండరు మరియు అధీకృత అధికారి ఏ కారణం చూపకుండానే ఏదేని లేదా అన్ని ఆఫర్లను ఆమోదించుల లేదా తిరస్కరించు లేదా ఇ-వేలంను నిలిపివేయు/వాయిదావేయు/రద్దుచేయు అధికారాలు కలిగియుంటారు.
14. బిడ్డరుదారులు వారి బిడ్స్ దాఖలుచేయుట మరియు ఇ-వేలంలో పాల్గొనుటకు ముందే మెసర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ **https://eauctions.samil.in** మరియు **www.hdfcbank.com** పై అందుబాటులోగల ఇ-వేలం యొక్క వివరణాత్మక నియమాలు& షరతులను క్షుణ్ణంగా చదువుకోవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.
15. ఈ ప్రచురణ ఫోర్స్ మేజర్ క్లాజ్‌కు ప్రాతిపదిక ఉన్నది.
16. ఆసక్తిగల బిడ్డరుదారులు సంబంధిత అధికారిచే జారీచేయబడిన వాలిడ్ డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ కలిగియుండవలెను. సదరు డిజిటల్ సర్టిఫికేట్ పొందుట పూర్తిగా బిడ్డరుదారుదే బాధ్యత మరియు బిడ్డింగ్‌లో పాల్గొనుటకు అతనికి/ఆమెకు వీలుగా ఇంటర్నెట్ కనెక్షన్‌తో కంప్యూటర్ టెర్మినల్/సిస్టమ్‌కు అక్సెస్ చేసుకోవలెను. డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్‌కు సంబంధించిన ఏవేని సమస్యలకు మరియు బిడ్డింగ్ సమయంలో కనెక్టివిటీ బిడ్డరుదారుదే పూర్తి బాధ్యత మరియు ఈ విషయంలో ఏవేని క్లెయింలు అనుమతించబడవు. ఆసక్తిగల బిడ్డరుదారులు తమ పేరును **https://eauctions.samil.in**.వద్ద రిజిస్టరుచేసుకోవలెను మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందవచ్చును. పాన్ వెరిఫికేషన్ తరువాత ఈ వేలం కొరకు మెసర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్‌చే సమకూర్చబడిన వాలిడ్ ఐడి& పాస్‌వర్డ్‌ను కలిగియున్న బిడ్డరుదారులే పై పోర్టల్ పై ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు అర్హత కలిగియుంటారు.
17. బిడ్డరుదారులు వారి స్వంత ఆసక్తితో ఆఖరి నిమిషాల్లో బిడ్ వేయుటను నివారించండి, దానికి **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** కాని సర్వీస్ ప్రొవైడర్ కానీ లేవేని లాప్స్/ ఫెయిలూర్ (ఇంటర్నెట్ ఫెయిలూర్/పవర్ ఫెయిలూర్ మొ॥వంటి వాటికి) బాధ్యులు కారు. అటు వంటి విషయాలలో బిడ్డరుదారులు ముందుగానే పవర్ సప్లై వంటి అన్ని స్వంత ఏర్పాట్లను చేసుకోవలెను, విజయవంతంగా వేలంలో పాల్గొనవలెను.

రుణగ్రహీత/ హామీదారులు ఇ-వేలం తేదీకి ముందుగానే అప్‌టు డేట్ వడ్డీ& అన్సిలరీ వ్యయాలుతోపాటు పై పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించవలసిందిగా ఇందుమూలంగా కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, ఆస్తి వేలంవేయబడుతుంది/అమ్మకం జరుపబడుతుంది మరియు మిగతా బకాయిలు ఏవేని ఉన్నా వడ్డీ& ఖర్చులతోసహా రికవరీచేయబడుతుంది.

తేది: 09.02.2024
ప్రదేశం: విజయవాడ

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి.



**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**
కర్నూలు బ్రాంచి (బ్రాంచ్ కోడ్: 0392), డి.నెం.40/381-1, విద్యానగర్, పార్క్ రోడ్, కర్నూలు-518001. ఫోన్: 08518-220982

(అనుబంధం-IV) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు / తనఖాదారులు : 1) శ్రీ గూటూరు సుబ్రమణ్యం (ఋణగ్రహీత), తండ్రి: జి.నాగరాజు,** శ్రీ సాయిగ్రీన్ ల్యాండ్స్, ఫ్లాట్ నెం.6, సాయి శ్రీ పామ్ ట్రీ విల్లాస్, మామిడాలపాడు గ్రామము, కర్నూలు-518004, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **చిరునామా-2:** ఫ్లాట్ నెం.311, శ్రీ సాయిగ్రీన్ ల్యాండ్స్, స్కంద ఎస్టేట్, అలంపూర్ టోల్‌గేట్, పంచలింగాల గ్రామము, కర్నూలు-518004, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **చిరునామా-3:** C/o. మెస్సర్స్ సుబ్రమణ్యేశ్వర ఎంటర్‌ప్రైజెస్, డి.నెం.79-119-డి5-39, మహావీర్ నగర్ కాలనీ, కర్నూలు-518003 (ఇప్పటి నుండి 'ఋణగ్రహీతలు'గా పేర్కొనబడును) వార్లను నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **ది.05.10.2023 నాటికి రూ.40,79,961.75/- (అక్షరాల నలభై లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఒకటి రూపాయలు మరియు డెబ్బై ఐదు పైసలు మాత్రమే)** మరియు బకాయి మొత్తం జమచేసే తేదీవరకు ఒప్పందం ప్రకారం దరిమిలా కాంట్రాక్ట్యువల్ రేటున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినందిగా **ది.13.10.2023** న డిమాండ్‌నోటీసు జారీచేయబడినది.

**1)** ఋణగ్రహీతలు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, పైన పేర్కొన్న చట్టంలోని, 8వ నిబంధనతో సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తులను **06 ఫిబ్రవరి 2024**వ తేదీన దిగువ సంతకందారు స్వాధీనము చేసుకోవడమైనదని, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
**2)** ఈ ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. ఏదేని లావాదేవీలు జరిపినట్లయితే అవి **ది.30.01.2024 నాటికి రూ.41,87,033.75/- (అక్షరాల నలభై ఒక్క లక్షల ఎనభై ఏడు వేల ముప్పై మూడు రూపాయలు మరియు డెబ్బై ఐదు పైసలు మాత్రమే)** మరియు బకాయి మొత్తం జమచేసే తేదీవరకు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారము జమకూడు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొ॥ **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** తనఖాకు లోబడి ఉంటాయి. పైన తెలిపిన డిమాండ్ నోటీసు జారీచేసిన తేదీనుండి తరువాత ఏదేని చెల్లించినవి మినహాయించవలయును. స్వాధీనపు నోటీసునాటికి బకాయి మొత్తము **రూ.41,87,033.75/- (అక్షరాల నలభై ఒక్క లక్షల ఎనభై ఏడు వేల ముప్పై మూడు రూపాయలు మరియు డెబ్బై ఐదు పైసలు మాత్రమే)** మరియు బకాయి మొత్తం జమచేసే తేదీవరకు ఒప్పందం ప్రకారం దరిమిలా కాంట్రాక్ట్యువల్ రేటున తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చుల మొత్తంతో సహా ఛార్జీలకు లోబడి ఉంటాయి.
**3)** సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు లభ్యమయ్యే సమయము గురించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) ని బకాయిదారులు గమనించగలరు.

**స్థిరాస్తుల యొక్క వివరములు**

**టైటిల్ డీడ్స్ డిపాజిట్ ద్వారా రిజిష్టర్డ్ మెమోరాండం తర్వాత ఈక్విటబుల్ తనఖా.** కర్నూలు జిల్లా, కర్నూల్ సబ్ జిల్లా, కర్నూలు మండలం, కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్, 97వ వార్డు, మామిడాలపాడు గ్రామము, సర్వే నెం.175/2ఎ(పార్ట్), 175/2బి(పార్ట్) నందు "సాయి శ్రీ పామ్ ట్రీ విల్లాస్" నందు **శ్రీ గూటూరు సుబ్రమణ్యం, తండ్రి: జి.నాగరాజు** పేరునగల 150 చ॥గ॥ (125.45 చ॥మీ॥లకు సమానమైన) విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.6 రెసిడెన్షియల్ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం.5; **దక్షిణం:** ఫ్లాట్ నెం.7; **తూర్పు:** 33 వెడల్పుగల రోడ్డు; **పడమర:** ఇతరుల స్థలము.

తేది: 06-02-2024, ప్రదేశం: కర్నూలు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్



**లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు**

ICICI Bank

**శాఖా కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఏదైతే

దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందువల్ల, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్థి దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

| క్ర. సం | రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య | ఆస్థి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది | డిమాండ్ నోటీసు తేది/డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.) | శాఖ పేరు |
|---|---|---|---|---|
| 1. | శ్రీ శ్రీ సద్గురు ట్రేడర్స్, హులెబీడు సిద్దప్ప, హులెబీడు శారద మరియు హెచ్. సిద్దమూర్తి/16 54సి పార్వతీపురం రోడ్డు, ఆంధ్రప్రదేశ్ కర్నూలు-518301/ 068705013839/ 068705016379. | వెంగలాపురం గ్రామం మహవీర్ కాలనీ, ఆదోని మున్సిపాలిటీ లో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ బేరింగ్ డో.నం.15/ 418/24 ఫ్లాట్ నం.30, ఎస్వై.నం.24, ఎల్‌పి నం.535 84, కర్నూలు జిల్లా-518503. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నం.31, పడమర : ఫ్లాట్ నం.29, ఉత్తరం : రోడ్డు 12 మీ.లు. వెడల్పు దక్షిణం : వైఎమ్‌కె స్కూల్ ప్లే గ్రౌండ్/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 06 ఫిబ్రవరి 2024 | 26-07-2023 Rs. 1,49,47,439.00/- | కర్నూలు |

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

**తేది : 09 ఫిబ్రవరి, 2024**
**ప్రదేశం : కర్నూలు**

**అధీకృత అధికారి**
**ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్**